ప్రజాశక్తి
ఆదివారం 28 జనవరి 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

వైసిపి ఎన్నికల సమరోత్సాహం

శంఖం పూరిస్తున్న జగన్మోహన్‌రెడ్డి

- క్యాడర్‌ను ఉత్తేజపరిచిన జగన్
- చంద్రబాబులా పొత్తుల కోసం వెంపర్లాడనని ఉద్ఘాటన
- ప్రజలే నా ధైర్యం.. సంక్షేమమే విధానం
- పార్టీని భుజాన వేసుకున్న వారికి ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని ప్రకటన
- విశాఖ జిల్లా సంగివలస వద్ద భారీ సభ
- వేలాదిగా తరలొచ్చిన అధికార పార్టీ కార్యకర్తలు
- విశాఖ ఉక్కుపై నోరు మెదపని సిఎం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, తగరపువలస విలేకరి

'75 ఏళ్ల వయసు మళ్లిన చంద్రబాబు మాదిరిగా నేను పొత్తుల కోసం దత్తపుత్రుడు, ఇతరుల వెంట వెంపర్లాడను. ప్రజలే నా ధైర్యం.. సంక్షేమం, అభివృద్ధి పథకాలే నా విధానం' - అని వైసిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. రానున్న ఎన్నికలకు సన్నద్ధంగా విశాఖ జిల్లా భీమిలిలోని సంగివలస వద్ద శనివారం సాయంత్రం వైసిపి ఉత్తరాంధ్ర క్యాడర్‌తో భారీ సభ నిర్వహించారు. దీనికి సిద్ధం సభగా ట్యాగ్‌లైన్ జతచేశారు. ఉత్తరాంధ్ర నలువైపుల నుంచీ తరలివచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి జగన్ మాట్లాడారు. ఎన్నికల శంఖారావం పూరించారు. క్యాడర్‌కు 2024 ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తూ విపక్షాలపై పెద్ద ఎత్తున విరుచుకుపడ్డారు. పార్టీ క్యాడర్‌లో ఎన్నికల సమరోత్సాహాన్ని నింపారు. సభకు వేల సంఖ్యలో పార్టీ క్యాడర్ తరలిరావడంతో భీమిలిలో ఇవాళ తనకు అటు సముద్రం, ఇటు జనసముద్రం కనిపిస్తుందని జగన్ వ్యాఖ్యానించారు. సభకు వచ్చిన ప్రతి ఒక్కరిలోనూ ఒక్కో సేనాధిపతి కనిపిస్తున్నారని అన్నారు. ఇటు పక్క పాండవ సైన్యం ఉంటే, అటుపక్క కౌరవ సైన్యం ఉందని అన్నారు. ఈ యుద్ధంలో చంద్రబాబు సహా ప్రతి ఒక్కరూ ఓడిపోక తప్పదంటూ సమరోత్సాహాన్ని ప్రదర్శించారు. పద్మవ్యూహంలో చిక్కుకోవడానికి తాను అభిమన్యుడిని కాదని అర్జునుడినని చెప్పారు. ఈ అర్జునుడికి

మిగతా 2లో..

సభకు వేలాదిగా తరలివచ్చిన వైసిపి కార్యకర్తలు

అవీ.. ఇవీ..

- సభకు ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి భారీగా వైసిపి కార్యకర్తలు తరలివచ్చారు. జగన్ సభా వేదికపై ఎన్నికల శంఖారావం పూరించారు. యుద్ధానికి సిద్ధం అంటూ ఢంకా మోగించారు.
- ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఉదయం 11 గంటలకే ఆర్‌టిసి బస్సులు, ప్రైవేట్ బస్సులు, కార్లలో పెద్ద సంఖ్యలో వైసిపి కార్యకర్తలు చేరుకున్నారు. తగరపువలస రోడ్లన్నీ కిక్కిరిసి కనిపించాయి.
- కొందరు వైసిపి మహిళా కార్యకర్తలు 'సిద్ధం' పేరుతో ముఖం, చేతులపై టాటూలు వేసుకుని అభిమానం చాటుకున్నారు.
- మా నమ్మకం నువ్వే జగన్, సిద్ధం కటౌట్లు సభా ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.
- స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్‌పై ర్యాలీగా వచ్చారు. అక్కడే ఉన్న వైసిపి ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవి.సుబ్బారెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు.
- ఎమ్మెల్యే ఎన్నికల్లో భీమిలి టిక్కెట్ మళ్ళీ సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుకే ఇస్తూ అతని పేరునే 'సిద్ధం' సభలో సిఎం ప్రకటిస్తారని ఆయన అభిమానులు ఆశగా ఎదురు చూశారు. వారికి నిరాశే ఎదురైంది.
- సిద్ధం సభ సక్సెస్ అయిందన్న వ్యాఖ్యలు క్యాడర్‌లో వినిపించాయి.
- ఈ సభలో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై జగన్ మాట్లాడతారని అంతా అనుకున్నా.. ఆయన నోరు మెదపలేదు.

కాషాయ నేత కిరాయి చేష్టలు..!

వార్త 2లో..

ల్యాండ్ ఫిల్ చర్యలు ఉపసంహరించాలి : సిపిఎం

వార్త 5లో..

ఘనంగా గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

వార్త 6లో..

పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

ఉత్కంఠగా చదరంగం పోటీలు

హోరాహోరీగా టాప్ సీడెడ్ల మధ్య పోరు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ వేదికగా ఎంవిపి.కాలనీలోని ఎస్3 స్పోర్ట్స్ ప్రాంగణంలో శ్రీ చెస్ అకాడమీ ఆధ్వర్యాన తలపెట్టిన రెండో అంతర్జాతీయ చదరంగం పోటీలు మూడో రోజూ ఉత్సాహంగా సాగాయి. శనివారం టాప్ సీడెడ్ క్రీడాకారుల మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. ఐదో రౌండ్ ముగిసేసరికి తెలంగాణ రాష్ట్రానికి చెందిన టాప్ సీడెడ్ క్రీడాకారుడు వి.రాఘవ్ శ్రీవత్సవపై తమిళనాడుకు చెందిన కె.దినేష్ బాబు విజయం

మిగతా 2లో..

ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొని పోరాట విజయాలు

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు


మాట్లాడుతున్న నర్సింగరావు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలో అంగన్వాడీ, మున్సిపల్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె చేశారని, దీన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం శతవిధాలా ప్రయత్నించి చివరికి ఉద్యోగాలు తొలగించడానికి పూనుకున్నా ఆ మూడు రంగాల కార్మికులు ఐక్యంగా పోరాడి విజయం సాధించారని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు తెలిపారు. జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్షా ఎనిమిది వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు 43 రోజులపాటు ఐక్యంగా ఉద్యమించారన్నారు. వారి పోరాటాన్ని ప్రారంభం నుంచీ అణచివేయడానికి రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ప్రయత్నాలు చేసిందన్నారు. ప్రారంభంలో సచివాలయ సిబ్బంది ద్వారా అంగన్వాడీ సెంటర్లను తెరిపించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో అంగన్వాడీలు ఉద్యోగాల్లో చేరకపోతే ఎస్మాను ప్రయోగిస్తామని చట్టాన్ని తెచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. పోరాటం మరింత ఉధృతం కావడంతో వారి ఉద్యోగాలు తొలగిస్తామని బెదిరించడం, నోటీసులు జారీచేయడం చేసిందన్నారు. చలో విజయవాడకు రాకుండా అడ్డుకుందన్నారు. అయినా ప్రభుత్వం అంగన్వాడీల పోరాటానికి దిగి రాకతప్ప లేదన్నారు. ఈ పోరాటంతో అంగన్వాడీలకు జీతాలను జూలై నుండి అమలు జరుపుతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చడంతో పాటు అనేక డిమాండ్లను అంగన్‌వాడీలు సాధించు కున్నారన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె 16 రోజులు పాటు జరిగిందని నర్సింగరావు తెలిపారు. రాష్ట్రంలో సుమారు 46 వేల మంది పాల్గొన్నారన్నారు. వీరికిచ్చే హెల్త్ అలవెన్సును రెగ్యులర్ జీతంలో కలిపి ఇస్తామని ప్రభుత్వం చెప్పిందన్నారు. పండగ బోనస్‌తో పాటు ఇతర హక్కులను సాధించుకున్నారన్నారు. సమగ్రశిక్ష ఉద్యోగులు 30 వేల మంది పోరాడి వారి హక్కులను సాధించుకున్నారని తెలిపారు. రాష్ట్ర వైసిపి ప్రభుత్వం

మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

పోరాట విజయాలు

సమ్మెలో ఉన్న వారిని తొలగిస్తామని చెప్పడమే కాకుండా వారితో చర్చించబోమని మొండికేసినప్పటికీ ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రజలు, కార్మిక, ప్రజాసంఘాలు మద్దతు పెరగడంతో ప్రభుత్వం దిగరాకతప్పలేదన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోగలమని చాటి చెప్పారన్నారు. మీడియా సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్, సహాయ కార్యదర్శి యు.రామస్వామి పాల్గొన్నారు.

ఉత్కంఠగా చదరంగం పోటీలు

సాధించాడు. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాకు చెందిన కె.సురేష్‌పై ఏలూరు జిల్లాకు చెందిన మూడో సీడెడ్ క్రీడాకారుడు బి.లక్ష్మణరావు నెగ్గాడు. తమిళనాడు క్రీడాకారుడు పి.బాలాజీపై విశాఖపట్నం జిల్లాకు చెందిన నాలుగో సీడెడ్ క్రీడాకారుడు ఎం.వెంకట రిత్విక్ విజయం సాధించాడు. ఐదో రౌండ్ పోటీల ప్రారంభానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాఖ వ్యాలీ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్ మాట్లాడుతూ ఇటువంటి అంతర్జాతీయ చదరంగం పోటీలకు విశాఖ వేదికకావడం ఆనందదాయకమన్నారు. ప్రస్తుత పోటీలకు వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి 419 మంది క్రీడాకారులు తరలిరావడం సంతోషకరమన్నారు. మున్ముందు మరిన్ని జాతీయ, అంతర్జాతీయ చదరంగ పోటీలు నిర్వహించాలని, తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. పోటీల ఫలితాలను టోర్నమెంట్ డైరెక్టర్ డాక్టర్ రంగాల బాబూరావు మీడియాకు వెల్లడించారు. కార్యక్రమంలో టోర్నమెంట్ మేనేజర్ వి.శ్రీకాంత్, ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట బాలకృష్ణ, ఇంటర్నేషనల్ ఆర్బిటర్ జివి.కుమార్ పాల్గొన్నారు.

కాషాయ నేత కిరాయి చేష్టలు..!

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'పిచ్చోడి చేతిలో రాయి' అంటే ఎలా ఉంటుందో కాషాయ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు జివిఎల్.నరసింహారావును చూస్తే ఇట్టే అర్థమవుతుంది. గడచిన కొన్ని నెలలుగా విశాఖ కేంద్రంగా తిష్టవేసిన ఆయన కేంద్ర ప్రభుత్వ అండ చూసుకుని ఇక్కడ పరిశ్రమాధిపతులను బెదిరిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. తనపై విమర్శలు నానాటికీ పెరుగుతున్నా ఆయనకు చీమకుట్టినట్టయినా లేకపోవడం గమనార్హం. సంక్రాంతి పేరుతో కొద్ది రోజుల క్రితం దందా సాగించాడు. 'నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు' అన్న చందాన చందాలు దండుతూ దందా సాగించే జివిఎల్ తనపై వచ్చిన ఆరోపణలపై ఎదురుదాడికి దిగేయత్నాలూ చేశారు. ఇదంతా చూస్తే ఆయనది ఎంతటి బరితెగింపో అర్థమవుతుంది. తాజాగా వైజాగ్ వైబ్రంట్ పేరుతో జరిపే ఉత్సవాల్లో ఆంతర్యం ఏమిటి ? అన్న ప్రశ్నే ఇప్పుడు అందరిలో ఉద్భవిస్తోంది. అత్యంత భారీ పరిశ్రమ వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను తమ ప్రభుత్వం మట్టుపెట్టాలని అమ్మేసేందుకు మూడేళ్లుగా ప్రయత్నిస్తుంటే వైజాగ్‌కు వైబ్రంట్ ఎలా ఈ జివిఎల్ అద్దుతారు ?. వాల్తేరు రైల్వే డివిజన్‌ను ఎత్తేసి ఆదాయానికి గండికొట్టిన జివిఎల్ పార్టీ బిజెపి వైజాగ్‌ను వైబ్రంట్‌గా ఎలా చేస్తుంది ? రైల్వేజోన్‌పై దొంగ నాటకాలతో సదరు నేత కాలయాపన చేయడం కూడా వైబ్రంటేనా ? అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.

చిందులు, విందులతో వైజాగ్ వైబ్రంట్ అవుతుందా?

2024 సాధారణ ఎన్నికల్లో విశాఖ నుంచి ఎంపీగా బరిలో దిగేందుకు సన్నాహాలు చేస్తూ.. సదరు నాయకుడు విశాఖ కేంద్రంగా వేస్తున్న చిందులపై పలు తరగతులకు చెందిన ప్రజానీకం, మేధావులు పెదవి విరుస్తున్నారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు బిజెపి ద్వారా నామినేట్ చేయబడిన జివిఎల్ విశాఖలోని ప్రభుత్వ రంగ సంస్థలపై ఆర్థిక భారాలు మోపుతూ ఇక్కడ పబ్బం గడుపుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొన్నటి వరకూ సంక్రాంతి సంబరాలు ఐదు రోజుల పాటు ఎయు గ్రౌండ్స్‌లో నిర్వహించి తీన్‌మార్ డ్యాన్సులు యువతతో చేయించారు. తాజాగా వైబ్రంట్ వైజాగ్ పేరుతో రిపబ్లిక్ డేను పురస్కరించుకుని విశాఖలో హల్‌చల్ చేశారు. 2024 ఎన్నికల్లో విశాఖపట్నం పార్లమెంట్ స్థానానికి బిజెపి తరపున టికెట్ ఆశిస్తూ విశాఖ వాసులపై వల్లమాలిన అభిమానం చూపుతూ ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్సను కలిగించక మానదు. అంతపెద్ద రిపబ్లిక్ డే ఉత్సవాల సందర్భంగా దేశభక్తికి చిహ్నంగా నిలిచే డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ వంటి నేతలను స్మరించకుండా 'పబ్ డ్యాన్సులు'కు జివిఎల్ ప్రాధాన్యమిచ్చారు. విశాఖకు చెందిన స్టీల్‌ప్లాంట్, రైల్వేజోన్, జాతీయ రహదారులు, ఫ్లై ఓవర్‌ల సమస్యల నుంచి ప్రజలను పక్కదోవపట్టించే చిందులు, విందులకు జివిఎల్ ప్రాధాన్యమివ్వడం ఏపాటి వైజాగ్ వైబ్రంట్ ? అన్న ప్రశ్న నేడు సర్వత్రా వినిపిస్తోంది.

వైసిపి ఎన్నికల సమరోత్సాహం

(మొదటి పేజీ తరువాయి..) శ్రీకృష్ణుడి లాగ ప్రజలు తోడున్నారన్నారు. 2024 ఎన్నికల్లో వైసిపికి 175కి 175 రావడం ఖాయమన్నారు. చంద్రబాబుకు ఒంటరిగా పోటీచేసే ధైర్యం లేదన్నారు. 2019 ఎన్నికల్లో వచ్చిన 23 సీట్లు కూడా ఈసారి వారికి రావన్నారు. చంద్రబాబు చెప్పుకోవడానికి ఏమీలేదని అన్నారు కరోనా కష్టకాలంలోనూ ఆర్థిక లాభనష్టాల లెక్కను చూడకుండా తాము సంక్షేమం ఇచ్చామన్నారు. అప్పట్లో చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 650 హామీల్లో 10 శాతం కూడా అమలుచేయకుండా అన్నింటినీ అటకెక్కించేశాడని విమర్శించారు. హామీలు అటకెక్కించిన బాబు ఇంకా బతికే ఉన్నాడని ప్రజలకు వివరించాల్సిందిగా క్యాడర్‌కు జగన్ దిశానిర్దేశం చేశారు. వాలంటీర్లు మనలోంచి వచ్చిన మనవాళ్లేనని, బయటవారు కాదని క్యాడర్‌కు తెలిపారు. 2019 నుంచి 99 శాతం హామీలను అమలు చేశామన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని బాబు చెప్పగలరా ? : రెవెన్యూ మంత్రి ధర్మాన

సభలో రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచినట్లు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రచారం చేస్తున్నారని, అయితే తాను అధికారంలోకి వేస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని ఏమైనా చెప్పగలరా అని సవాలు విసిరారు. సమాజంలో ఏళ్ల తరబడి వేళ్లూనుకున్న అనేక రుగ్మతలకు రాజకీయాలు పరిష్కారం చూపించగలిగాయని అన్నారు.

సభా విశేషాలు

సభాస్థలికి వైఎస్.జగన్ మధ్యాహ్నం 3.30 గంటలకు రావాల్సి ఉండగా, 25 నిమిషాలు ఆలస్యంగా వచ్చారు. తొలుత తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 4.09 గంటలకు జగన్ తన ప్రసంగాన్ని ప్రారంభించి, 5.26 గంటలకు ముగించారు.

ప్రతిమాటకూ క్యాడర్ హర్షధ్వానాలు

వేదిక మీదకు వస్తూనే తన సహజ శైలిలో రెండు చేతులనూ జోడించి నమస్కారం చేశారు. భీమిలిలో అటు సముద్రం.. ఇటు జన సముద్రం అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్నికల మ్యానిఫెస్టోను భగవద్గీత, బైబిలు, ఖురాన్‌గా భావించి 99 శాతం హామీలు అమలు చేశామని జగన్ అన్నప్పుడు 'సిఎం, సిఎం' అంటూ కార్యకర్తలు సభలో పెద్దపెట్టున నినాదాలు చేశారు శ్రీమంతుల పిల్లల చేతుల్లో ఉండే ట్యాబ్‌లు.. ఇప్పుడు ప్రభుత్వ బడి పిల్లల్లో ఉన్నాయని, ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు తగిన ప్రాధాన్యత ఇచ్చామని జగన్ అన్నప్పుడు సభలో హర్షధ్వానాలు వినబడ్డాయి. 'మీ పిల్లల తలరాత మారాలన్నా.. పేదల భవిష్యత్తు మారాలన్నా ఎన్నికల్లో జగనే రావాలి' అనడంతో వేదిక ముందు ఉన్న వారు వారి చేతుల్లో ఉన్న 'సిద్ధం' ప్లకార్డులను చూపారు. సిఎం వేదిక మీదకు వచ్చే సమయంలో స్పీకర్ తమ్మినేని సీతారాం, మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, విడదల రజిని, స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పలువురు శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి స్వాగతం పలికారు.

జగన్‌కు ఘన స్వాగతం

ఎంవిపి.కాలనీ : విశాఖకు వచ్చిన సిఎం వైఎస్.జగన్ మోహన్ రెడ్డికి విశాఖ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి విడదల రజిని, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సిఎంకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

బస్సు ఫుట్‌పాత్‌పై వేలాడుతూ ప్రయాణాలు సాగిస్తున్న విద్యార్థులు

బస్సులన్నీ సిఎం సభకే..

సంగివలసలో తలపెట్టిన సభకు వైసిపి కార్యకర్తలను తరలించేందుకు పెద్ద సంఖ్యలో ఆర్‌టిసి బస్సులను ఉపయోగించడంతో రోజువారీ ప్రయాణాలు చేసే వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో ఎక్కడికక్కడ ఈ సమస్య కనిపించింది. ఒక్కో బస్సు కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఎదురైంది. వచ్చిన అరకొర బస్సుల్లో వెళ్లేందుకు ప్రయాణికులు పడరాని పాట్లు పడ్డారు.

ఆర్‌టిసి కార్మికుల దీక్షలు భగ్నం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలను శనివారం పోలీసులు భగ్నం చేశారు. ఈ దీక్షలు పది రోజులుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి విశాఖ పర్యటన నేపథ్యంలో పోలీసులు శనివారం మధ్యాహ్నం దీక్షా శిబిరం వద్దకు చేరుకుని బలవంతంగా టెంట్‌ను తొలగించి దీక్షలను భగ్నం చేశారు. శిబిరంలో కూర్చున్న 23 మందిని అరెస్ట్ చేసి టూ టౌన్ స్టేషన్‌కు తరలించారు.

నోటీసుజి

మహారాజశ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు

IA NO. 3/2019

ఇన్

OS NO. 2/2019

షేక్ మహమ్మద్ నిస్సార్ సుల్తానా మరియు ఇతరులు ...వాదులు/ పిటీషనర్లు

మరియు

గుంజి సురేష్ బాబు మరియు 18 మంది ఇతరులు ....ప్రతి వాదులు/ రెస్పాండెంట్స్

రెండో ప్రతివాది / రెస్పాండెంట్స్

వింజం శ్రీనివాసరావు, తండ్రి గురవయ్య,
డోర్ నెంబర్ 45-34-6,
అకాయపాలెం, విశాఖపట్టణం సిటీ.

పైదావా/పిటీషన్ లోఎన్ని పర్యాయములు మీ అడ్రస్ కు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా సమన్లు పంపినను అవి తిరస్కరణ అయినవి సమన్లు జారీ జరిగి ఉండనందున ఈ ప్రకటన ద్వారాకోర్టు వారి ఉత్తర్వులతో తెలియజేయునది ఏమనగా తేది 07-02-2024న ఉ దయం 10:30 గంటలకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ లాయర్ గారి ద్వారా గాని హాజరు కావలసినది లేనియెడల మీ పరోక్షములో దావా /పిటీషన్ తీర్మానించబడునని తెలియజేయడమైనది.

/ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 07-02-2024

ఇట్లు
ఆళ్ల హరిబాబు
అడ్వకేట్, ఒంగోలు
ప్రకాశం జిల్లా

నోటీసుజి

మహారాజశ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

IA NO. 2/2019

ఇన్

OS NO. 2/2019

షేక్ మహమ్మద్ నిస్సార్ సుల్తానా మరియు ఇతరులు ...వాదులు/ పిటీషనర్లు

మరియు

గుంజి సురేష్ బాబు మరియు 18 మంది ఇతరులు ....ప్రతి వాదులు/ రెస్పాండెంట్స్

To

రెండో ప్రతివాది / రెస్పాండెంట్స్

వింజం శ్రీనివాసరావు,
తండ్రి గురవయ్య, డోర్ నెంబర్ 45-34-6,
అకాయపాలెం, విశాఖపట్టణం సిటీ.

పై దావా/ పిటీషన్ లోఎన్ని పర్యాయములు మీ అడ్రస్ కు కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా సమన్లు పంపినను అవి తిరస్కరణ అయినవి సమన్లు జారీ జరిగి ఉండనందున ఈ ప్రకటన ద్వారాకోర్టు వారి ఉత్తర్వులతో తెలియజేయునది ఏమనగా తేది 07-02-2024న ఉ దయం 10:30 గంటలకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ లాయర్ గారి ద్వారా గాని హాజరు కావలసినది లేనియెడల మీ పరోక్షములో దావా /పిటీషన్ తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 07-02-2024

ఇట్లు
ఆళ్ల హరిబాబు
అడ్వకేట్, ఒంగోలు
ప్రకాశం జిల్లా

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE AT: VISAKHAPATNAM
E.P.112/2021 in O.S.187/2008

Between:
Sri Obulareddy Ramanujula Reddy ....D.Hr/Plaintiff

And:
Vommi Madhusudhana Rao (died) & others ...J.Dr's/Defendants

NOTICE

To,
J.Dr No.2: Smt. Vommi Sarojini, W/o. Late V. Madhusudhana Rao,Hindu, aged 65 years, R/at. D.No.56-1-65, Golla Kancharapalem, Kancharapalem, Visakhapatnam
J.Dr No.3: Sri Vommi Ramanarayana S/o. Late V. Madhusudhana Rao, Hindu, aged 40 years, Rest-do-
J.Dr No.4: Sri Vommi Vishnu, D/o. Late V. Madhusudhana Rao, Hindu, aged 30 years, Rest-do-

Please take notice that the above named D.Hr/Plaintiff has filed the above Execution Petition vide E.P.No.112/2021 in O.S.187/2008 for the attachment of property and subsequent sale by way of auction under Order 21 rule 54 and 64 to 66 of C.P.C against J.Drs/Defendants for recovery of money and the matter stands posted to **12-02-2024** for your appearance,on that day at **10:30 A.M.** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, exparte as per law.

P.S.N. RAJU &
ARVIND DESHMUKH
Advocates,
Visakhapatnam.

మహారాజశ్రీ యలమంచిలి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
Final Decree Petition
I.A. 103/2017 in O.S. 46/2005

పిటిషనరు - వాది: భీమరాజు భూలోక
రెస్పాండెంట్ - ప్రతివాది:
యలమంచిలి తాతబ్బాయి

C.P.C. ఆర్డరు 5 రూల్ 20 ప్రకారం రెస్పాండెంటుకు సమనుల ప్రకటన

టు:
రెస్పాండెంటు - ప్రతివాది:
యలమంచిలి తాతబ్బాయి, తండ్రి తాతబ్బాయి **Motor Mechanic, R/o.** పెనుగొల్లు గ్రామం, ఎస్.రాయవరం మండలం, అనకాపల్లి జిల్లా.

పై **Final Decree Petition I.A. 103/2017**లో రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు **Process** కట్టిననూ, తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఆర్డర్సు ప్రకారము ఈ పత్రిక ప్రకటన మూలంగా మీకు తెలియపర్చవలసిందిగా శ్రీకోర్టు వారు ఆదేశాలు ఇవ్వడమైనది.

కావున మీరు **తేది: 27-02-2024న ఉదయం గం.10-30కు** ఖుద్దున గాని, వకీలు గారి ద్వారా మీరు పై కోర్టుందు హాజరై మీ ఆక్షేపణలు తెలియచేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి శ్రీకోర్టు వారు తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారము)

లాలం వెంకటరమణమూర్తి
పిటీషనరు-వాది తరుపున అడ్వకేట్
యలమంచిలి యలమంచిలి, అనకాపల్లి జిల్లా.
తే:27-1-24 సెల్ : 98484 28222

టెండరు ప్రకటన

అనకాపల్లి జిల్లా, రాంబిల్లి మండలం, లాలం కోడూరు పంచాయతీ వార్కి ఈ క్రింది తెల్పిన Specificationsతో I Mast వీధి దీపాలు కావలసివున్నది. కావున ఆసక్తి గల వారు తేది:30-01-2024లోగా వారి వారి టెండర్లను సమర్పించవలసినది. తేది: 30-01-2024 ఉదయం 11 గంటలకు లాలం కోడూరులోని సచివాలయం నందు టెండర్లును ఖాయం చేయడం జరుగుతుంది. (తుది నిర్ణయం గ్రామపంచాయితీ వారిదే)

SPECIFICATIONS:

1. 7 Meter - High Moot Street Light Poles
   Top pipe Dia - 65 mm, 4.5 mm Thickness
   Middle Pipe Dia - 75 mm, 4.5 mm Thickness
   Bottom Pipe Dia - 100 mm, 4.5 mm Thickness
2. Ring Arm Pipe Dia - 32 mm, 3 mm Thickness
   Ring Arm Support Pipe Dia - 25 mm, 3 mm Thickness
   Base Plate 3.15 M.M.
   Painting - Enamel Coulour Paint
   Pole Junction Box
   70W-Cromption Lamps - 7 Lamps for one Pole.
3. Quantity - 40 Poles

సం/- పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ లాలంకోడూరు, రాంబిల్లి మండలం

పచ్చదనాన్ని హరించి షటిల్ కోర్టు

చోద్యం చూస్తున్న జివిఎంసి అధికారులు

పచ్చదనాన్ని ధ్వంసం చేసి ఏర్పాటుచేసిన షటిల్ కోర్టు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఒక వైపు పర్యావరణ పరిరక్షణ కోసం రూ.కోట్లు వెచ్చించి ఇటు ప్రభుత్వం, అటు స్వచ్ఛంద సంస్థలు పచ్చదనానికి పెద్ద పీట వేస్తుంటే మరికొంత మంది వీటిని హరించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇదంతా కన్నుల ముందు జరుగుతున్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్నారు. హనుమంతువాక నుంచి దీనదయాల్‌పురం వెళ్లే బిఆర్‌టిఎస్ రహదారిలో పచ్చదనం పెంపొందించేందుకు పొడవైన కారిడార్ ఉంది. నిబంధనల ప్రకారం ఈ ప్రాంతంలో ఎటువంటి ఆక్రమణలు చేయకూడదు. కేవలం గ్రీన్ బెల్ట్ కోసమే కేటాయించారు. కాని కొంత మంది రాజకీయ నాయకులు తమ ఓట్లు స్వార్థంకోసం తెరవెనుక హామీలతో ఈ ప్రాంతం చాలా వరకు దేవాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వం కార్యాలయాలు, సామాజిక భవనాలతో నింపేసారు. దీంతో పచ్చదనానికి తూట్లు పడుతున్నాయి. ఇటీవల 12వ వార్డు నేతాజీనగర్, లలితాదేవి ఆలయం ఎదురుగా ఉన్న కారిడార్‌లో పచ్చదనాన్ని కొంత మంది రాత్రికి రాత్రే ధ్వంసం చేశారు. చిన్న చెట్లను, మొక్కలను నరికేశారు. ఆ స్థానంలో షటిల్ కోర్టును దర్జాగా ఏర్పాటు చేసుకున్నారు. గతంలో కూడా ఇదే కారిడార్‌ను ఆనుకొని ఉన్న సాయిబాబా దేవాలయం ఎవరికీ కనబడలేదని ఏపుగా పెరిగిన చెట్లును నరికేశారు. ఎవరైనా అడిగితే స్థానిక రాజకీయ నాయకులకు చెప్పామని బదులిస్తున్నారు. దీంతో కిందిస్థాయి సిబ్బంది ఏమీ చేయలేక చేతులు ముడుచుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వీటిపై తగిన చర్యలు తీసుకొని పచ్చదనానికి తూట్లు పొడుస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణ వేత్తలు, స్థానికులు కోరుతున్నారు.

శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ చందక లక్ష్మి తదితరులు

బోరు ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం పంచాయతీ పరిధిలోని పుర్లవానిచెరువు సమీపంలోని అయ్యప్ప ఆలయం వద్ద బోరు ఏర్పాటుకు స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపిటిసి సభ్యుని నిధులతో ఈ బోరుని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ శినగం రామారావు, నాయకులు శినగం పెద్ద రామారావు, చందక శంకరరావు, జి.రమేష్, చందక అప్పలనాయుడు, షేక్ బాషా, చందక రమణ, కొట్యాడ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్యపై నివేదిక అందించాలి

ప్రజాశక్తి -మధురవాడ : నగరంలోని పి.ఎం.పాలెం నారాయణ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్న నెల్లూరు అఖిల్ వినాయక్ (15) హస్టల్‌లో శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న ఉదంతంపై విశాఖ నగర పోలీసులు, జిల్లా విద్యాశాఖ అధికారులు 24 గంటల్లోగా నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేసినట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ప్రకటన విడుదలచేశారు. విద్యార్థి మృతి దురదృష్టకరమన్నారు. యాజమాన్యం ఒత్తిడి ఏదైనా ఉందా, పదో తరగతి ఫెయిల్ అవుతానని ఆందోళనతోనా, వేరేమైనా ఇతర కారణాలున్నాయా, జేబులో దొరికిన ఆత్మహత్య లేఖతో పాటు సునిశితంగా దర్యాప్తు జరిపి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. నివేదిక ఆధారంగా కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు సారథ్యంలో చట్ట ప్రకారం చర్యలకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సులు చేయనున్నట్టు పేర్కొన్నారు.

నేడు మహిళా మార్టు ప్రారంభం

ప్రజాశక్తి -పద్మనాభం : పద్మనాభం మండల కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన మండల మహిళా మార్ట్‌ను స్థానిక ఎమ్మెల్యే ఎం.శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభిస్తారని వెలుగు ఎపిఎం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వ్యర్థాల నిర్వహణ సమస్య తీవ్రం

ప్రజాశక్తి-మధురవాడ : దేశంలో నగర, పట్టణాల్లో పెద్దఎత్తున పోగుపడే ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ తీవ్ర సమస్యగా మారుతోందని, వ్యర్థాల నుంచి ప్రమాదకర రసాయనాలు నైట్రోజన్, ఫాస్పరస్ వంటివి నదులను, భూగర్భజలాలను కలుషితం చేస్తున్నాయని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సభ్యులు డాక్టర్ అఫ్రిజ్ అహ్మద్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం, ఇనిస్టిట్యూట్ ఫర్ సాలిడ్ వేస్ట్ అండ్ ఎకలాజికల్ బ్యాలెన్స్ (ఇన్‌స్వారెబ్) సంయుక్తంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వ్యర్థాల నిర్వహణ సరిగా లేని రాష్ట్ర ప్రభుత్వాలపై భారీగా నష్టపరిహారం జరిమానా విధిస్తున్నట్లు ఆయన తెలిపారు. కోవిడ్ సమయంలో దేశ వ్యాప్తంగా బయోమెడికల్ వ్యర్థాలను శుద్ధి చేయడం సమస్యగా మారిందని తెలిపారు. దేశంలోని తీర ప్రాంతాల పరిరక్షణపై హైపవర్ కమిటీ పనిచేస్తోందని ముఖ్యంగా పర్యావరణ చట్టాలను ఉల్లంఘించే సంస్థలపై దృష్టిసారించామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహ దేశంలోని ఢిల్లీ, మహారాష్ట్ర ప్రభుత్వాలకు పెద్దఎత్తున జరిమాన విధించినట్లు వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాటిని నిర్లక్ష్యం చేస్తే దాని ప్రభావం మానవాళిపై ఉంటుందన్నారు.

స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కెఎస్.కృష్ణ మాట్లాడుతూ, కోస్తా తీర ప్రాంత సంరక్షణ కోసం రూపొందించిన చట్టాల ఉల్లంఘన ఎక్కువగా ఉందన్నారు. ప్రకృతి వనరులను వినియోగించే ముందు వాటి తవ్వకాల కారణంగా కలిగే నష్టాన్ని, ప్రత్యామ్నాయ చర్యలను ముందుగానే అంచనా వేయాలని పేర్కొన్నారు. చట్టాలను, సాంకేతిక అంశాలను సమానంగా అధ్యయనం చేసి మార్గదర్శకం చేసే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఇన్‌స్వారెబ్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ ఎన్.కాళిదాస్ మాట్లాడుతూ, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలపై సహితం కోర్టులకు వెళ్లడం విచారకరమన్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.వేదవతి, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

జూ పార్కు కార్మికుల ఆర్థిక సాయం

నగేష్ తల్లికి ఆర్థికసాయం అందజేస్తున్న ఆర్‌కెఎస్‌వి.కుమార్ తదితరులు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో నవంబరు 27న ఎలుగుబంటి దాడిలో మృతి చెందిన నగేష్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం, యాజమాన్యం సాయంతో పాటు తోటి కార్మికులు కూడా ఆర్థిక సాయం చేశారు. జూ పార్కు వద్ద నగేష్‌తో పనిచేస్తున్న కార్మికులు తమ ఒక్క రోజు వేతనం రూ.43 వేలును సేకరించారు. ఈ మొత్తాన్ని నగేష్ తల్లికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, ఆరిలోవ జోన్ అధ్యక్షులు పి.శంకరరావు, నరేంద్రకుమార్ ద్వారా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ, నగేష్ మరణం తోటి కార్మికులను భయందోళనకు గురిచేసిందన్నారు. జూ పార్కులో ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా జూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. జంతువుల దగ్గర పనిచేస్తున్న కీపర్లకు తగిన శిక్షణ ఇవ్వాలన్నారు. నగేష్ కుటుంబానికి కార్మికుల సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజు, నరేష్, రామారావు, నర్సింగరావు, జూ కార్మికులు పాల్గొన్నారు.

పద్మనాభంలో టైలరింగ్ శిక్షణా కేంద్రం

కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభంలో అతిథులు

ప్రజాశక్తి -పద్మనాభం : రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్ ఆధ్వర్యాన పద్మనాభంలో టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని క్లబ్ సభ్యులు శనివారం ప్రారంభించారు. క్లబ్ కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్‌లో భాగంగా 5 కుట్టు మిషన్లు అందించారు. ఈ శిక్షణను ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ శశి జైస్వాల్, సెక్రటరీ ఆర్.నీరజ, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ ఆర్.కాశీప్రసాద్, ట్రెజరర్ ఎస్.కామేశ్వరరావు, రోటేరియన్స్ గోపాల్, కిరణ్ జైస్వాల్, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ వ్యవస్థాపకులు కె.రమాప్రభ, ఐద్వా నాయకులు నాగరాణి, సూర్యకాంతం, స్థానిక నాయకులు రాము, ఆర్.నరసింగరావు, రాజు పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి -తగరపువలస : చదువుతో పాటు సామాజిక పరమైన అంశాలపై దృష్టిపెట్టాలని స్థానిక శ్రీ బాసర జూనియర్ కళాశాల ఛైర్మన్ పూడి రమేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక ప్రయివేటు ఫంక్షన్ హాల్లో శనివారం కళాశాల విద్యార్థుల ఫేర్‌వెల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంచుకున్న సబ్జెక్ట్‌పై పట్టు పెంచుకోవాలని సూచించారు. నేడున్న ప్రత్యేక పరిస్థితుల్లో సాంకేతికతను అందిపుచ్చుకోవాలని నొక్కి చెప్పారు. వివిధ రంగాల్లో, పరీక్షల్లో, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ ఛైర్మన్ రమేష్, సినీ దర్శకులు శివ నిర్వాన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల ప్రిన్సిపల్ వివిడి.రమేష్, డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపల్ మహేశ్వరరావు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థినికి జ్ఞాపికను అందజేస్తున్న కళాశాల ఛైర్మన్ రమేష్, శివనిర్వాన

గృహ నిర్బంధంలో ఉన్న కోరాడ రాజబాబు

కోరాడ గృహ నిర్బంధం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి ఒకటో జోన్ పరిధి సంగివలసలో ఏర్పాటుచేసిన 'సిద్ధం' సభకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వస్తుండడంతో ముందస్తుగా టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబును శనివారం ఉదయాన్నే పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ తరహా హౌస్ అరెస్ట్ అన్యాయమని రాజబాబు తీవ్రంగా ఖండించారు.

ఐఐసిహెచ్ఇ ఫెలోగా ఆచార్య జిఎంజె.రాజు

ప్రజాశక్తి-విశాఖపట్నం: ఆంధ్ర విశ్వవిద్యాలయం కెమికల్ ఇంజినీరింగ్ విభాగం సీనియర్ ఆచార్యులు ఆచార్య జిఎంజె.రాజు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ అందించే ఫెలోగా ఎంపికయ్యారు. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఆయనకు అందాయి. ఇంజినీరింగ్ నాలెడ్జ్ - ప్రాక్టీస్ రంగంలో ఆయన మూడు దశాబ్దాలుగా అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఆయనను ఫెలోగా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఆచార్య జిఎంజె రాజును ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి శనివారం తన కార్యాలయంలో అభినందించారు. అతి తక్కువ మందికి ఐఐసిహెచ్ఇ ఫెలోగా గుర్తిస్తుందని, దీనిని ఆచార్య రాజు సాధించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు తదితరులు పాల్గొన్నారు. ఆచార్య జిఎంజె రాజును విశ్వవిద్యాలయ ఆచార్యులు అభినందించారు.



వీల్ చైర్ అందిస్తున్న జీలకర్ర రమణ

వీల్ చైర్ అందజేత

ప్రజాశక్తి -గాజువాక : సాయిరాం సేవా ట్రస్టు ఆధ్వర్యాన వికలాంగ వృద్ధురాలు లక్ష్మికి వీల్‌చైర్‌ను శనివారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌పిడిఒ రాష్ట్ర కార్యదర్శి జీలకర్ర రమణ మాట్లాడుతూ, పేదలను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. తమ సంస్థ ఆధ్వర్యాన అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిసి రైల్వే బోర్డు మెంబర్ సియ్యాద్రి అప్పలనాయుడు, జీలకర్ర భువనేశ్వరి, శంకర రమాదేవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

సనపల ఈశ్వరరావును సన్మానిస్తున్న సంఘం సభ్యులు

ఘనంగా మాధవ మురళీ ఎపి ఉద్యోగుల సంక్షేమ సంఘం వార్షికోత్సవం

ప్రజాశక్తి-మాధవధార: మాధవమురళీ ఏపీ ఉద్యోగుల సంక్షేమ సంఘం పదో వార్షికోత్సవం మాధవధారలోని భరద్వాజ క్షేత్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తూ ఇటీవల సూపరింటెండెంట్‌గా ప్రమోషన్ పొందిన సనపల ఈశ్వరరావును సంఘం సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంఘం సభ్యులు సన్మాన గ్రహీతను అభినందించారు.

131 మందికి దంత వైద్య డిగ్రీల ప్రదానం

ప్రజాశక్తి-మధురవాడ : గీతం దంత వైద్య కళాశాల, ఆస్పత్రి ఆధ్వర్యాన 17వ పట్టభద్రుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ అధ్యక్షత వహించి ప్రసంగించారు. గాంధీ మార్గంలో సత్యం, ధర్మం, సమాజం పట్ల బాధ్యత, వృత్తి విలువలను పాటించడం ద్వారా వైద్యులు ఉన్నత స్థానానికి చేరాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో దంత వైద్యానికి ప్రాచుర్యం కల్పించడం ద్వారా అవకాశాలను పెంచుకోవాలన్నారు. గీతం దంత వైద్య కళాశాల ద్వారా పరిశోధనలపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

గీతం దంత కళాశాల, ఆసుపత్రి నుంచి బ్యాచులర్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ (బిడిఎస్), మాస్టర్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ (ఎమ్‌డిఎస్) కోర్సులు పూర్తి చేసుకున్న 131 మంది వైద్య విద్యార్థులకు దంత వైద్యవిద్యా మండలి సభ్యుడు, మధ్యప్రదేశ్ వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ అశోక్ ఖాండేల్‌వాల్ స్నాతకోత్తర డిగ్రీలను అందజేశారు. దంత వైద్యానికి దేశ వ్యాప్తంగా ఆదరణ పెరుగుతోందన్నారు. కొత్త స్పెషాలిటి చికిత్సలు, నూతన పద్ధతులు దంత వైద్యంలో ప్రారంభమవుతున్నాయన్నారు. నార్వే, స్వీడన్, హంగరి వంటి దేశాలలో వైద్య విద్యకు సంబంధించిన గ్రంథాలను ప్రాంతీయ భాషలలోకి అనువదిస్తున్నారని, దేశంలో మొదటిసారిగా వైద్య గ్రంథాలను హిందీలోకి అనువదించే ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. వైద్య వృత్తిలో విలువలను కాపాడుకుంటూ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.

గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం గీతం ప్రగతిని వివరించారు. వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను తెలియజేశారు. ఈ పట్టభద్రుల దినోత్సవంలో 7గురు విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. గీతం దంత వైద్య కళాశాల ఆస్పత్రి ప్రిన్సిపల్ డాక్టర్ డి.సీతారామరాజు కళాశాల వార్షిక నివేదికను సమర్పిస్తూ రానున్న రోజులలో విశాఖ నగర పరిధిలోని పాఠశాలలను దత్తత స్వీకరించి దంత వైద్య శిబిరాలను నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు, జిమ్‌సర్ ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, కార్యదర్శి ఎమ్.భరద్వాజ పాల్గొన్నారు. ఎండోడాంటిక్స్ విభాగాధిపతి డాక్టర్ కె.శిరీష విద్యార్థులతో విలువలతో వైద్య వృత్తిని నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

'సిద్ధం' సభకు తరలిన జనం

సిఎం సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి బస్సుల్లో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

సిఎం సభకు బయలుదేరిన ఆనందపురం మండల నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి-యంత్రాంగం

భీమిలి నియోజకవర్గం సంగివలస వద్ద శనివారం వైసిపి నిర్వహించిన ఎన్నికల శంఖారావం 'సిద్ధం' సభకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనం తరలివెళ్లారు. ఆయా ప్రాంతాల నుంచి బయలుదేరిన బస్సులను స్థానిక నేతలు జెండాలు ఊపి ప్రారంభించారు.

సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో సత్యం జంక్షన్ నుంచి బస్సులు, కార్లు, ఆటోలు, బైక్‌లతో చేపట్టిన ర్యాలీని వైసిపి సమన్వయకర్త కెకె.రాజు జెండా ఊపి ప్రారంభించారు. నియోజకవర్గం నుంచి పదివేల మంది అభిమానులు తరలివెళ్తున్నారని కెకె.రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, ఫ్లోర్ లీడర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పద్మనాభం : ముఖ్యమంత్రి సభకు పద్మనాభం మండలంలోని ప్రతి గ్రామం నుంచి 50 నుంచి 60 మంది వరకు ప్రయివేట్ బస్సుల ద్వారా తరలి వెళ్లారు. ఈ సభకు పురుషులు మాత్రమే హాజరుకావాలని ప్రత్యేక నిబంధన పెట్టారని స్థానిక నాయకులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి రెండు గంటల మధ్యలో బస్సులను ఏర్పాటుచేశారు. ఒక్కో వాలంటీరు ఐదుగురిని చొప్పున సభకు తీసుకెళ్లారు.

ఆనందపురం : ఆనందపురం మండలం నుంచి సుమారు 4000 మంది 56 బస్సులు, 100 ఆటోలు, వేలాది బైక్‌లపై అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఆనందపురం మండలం గంభీరం నుంచి తగరపువలస వరకు భారీ ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటుచేశారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యాన నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్తంశెట్టి మహేష్, ఎంపిపి మజ్జి శారద ప్రియాంక, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, పార్టీ అధ్యక్షులు బంక సత్యనారాయణ, జడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, వైస్ ఎంపిపి పాండ్రంకి శ్రీను, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకటరావు భారీ ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. ఆర్‌టిసి బస్సుల ద్వారా అభిమానులను సభకు తరలించారు.

చైర్మన్ గొల్లివిల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపీలు పెంట కోట జ్యోతి శ్రీనివాసరావు , నమ్మి మీనా, పార్టీ మండల అధ్యక్షులు మలశాల కిషోర్, ఎంపిటీసీ భవానీ గణేష్ పాల్గొన్నారు.

సబ్బవరం : వైసిపి సభకు సబ్బవరం-1 సచివాలయం పరిధిలోని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు.అలాగే పైడివాడ అగ్రహారం సర్పంచ్ వడ్డాది అప్పలరాజు ఆధ్వర్యంలో భారీగా జనం వెళ్లారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కర్రి బాబు, ఎర్రంశెట్టి రాము పాల్గొన్నారు.

దేవరాపల్లి : భీమిలి సభకు మండలంలోని 27 పంచాయితీల నుండి ఆర్టీసీ బస్సులు, కారులు, ఆటోల్లో మహిళలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాష్కరరావు, మండల అధ్యక్షుడు బూరె బాబురావు, నాయకులు వి.సింహాచలం నాయుడు, దాడి జగన్, రొంగలి నారాయణమ్మ, గొర్రుపోటు రమాదేవి పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్:భీమిలిలో జరిగిన ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం బహిరంగ సభకు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున పయనమయ్యారు. కార్లు, బస్సులు తదితర వాహనాల ద్వారా వైసిపి శ్రేణులు పెద్ద ఎత్తున భీమిలికి తరలివెళ్లారు.

కశింకోట : భీమిలిలో శనివారం జరిగిన వైసిపి సిద్ధం సభకు కశింకోట మండలం నుండి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఎంపీపీ కలగ లక్ష్మి గున్నయ్యనాయుడు, మార్కెట్ కమిటీ

ద్విచక్రవాహనంపై సభకు వస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

సిద్ధం టాటూలతో వైసిపి యువ కార్యకర్తలు

టిడిపి హయాంలో బీసీలకు ప్రాధాన్యం

మాజీ మంత్రి బండారు

సమావేశంలో మాట్లాడుతున్న బండారు సత్యనారాయణమూర్తి

ప్రజాశక్తి-పెందుర్తి : టిడిపి హయాంలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. జివిఎంసి 97వ వార్డు పరిధి సుజాతనగర్‌లోని ప్రయివేటు కల్యాణ మండపంలో శనివారం సాయంత్రం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు నుంచి చంద్రబాబు వరకు బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. బీసీల అభివృద్ధికి గతంలో చంద్రబాబు ఒక కమిటీ వేశారని, అందులో తాను అప్పట్లో సభ్యునిగా ఉన్నానని తెలిపారు. బీసీలకు 53 శాతం రిజర్వేషన్ల కోసం ప్రయత్నించామని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి సాధికార యాత్రను బీసీలు నమ్మలేదన్నారు. టిడిపి నిర్వహించే జయహో బీసీ కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందని తెలిపారు. జనసేన- టిడిపి పొత్తుతో వచ్చే ఎన్నికల్లో గెలుస్తామని, బీసీలకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామారావు, విశాఖ బీసీ సెల్ అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి మధుసూదనరావు, అనకాపల్లి బీసీ సెల్ అధ్యక్షులు లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి రమణ, పెందుర్తి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చిన్నారావు, 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపి నాయకులకు రాజకీయ అంతిమయాత్ర

ప్రజాశక్తి -గాజువాక : వైసిపి నాయకులకు రాజకీయ అంతిమయాత్ర దగ్గర పడిందని టిడిపి గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. గాజువాకలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్ని సిద్ధం సభలు ఏర్పాటు చేసినా రాష్ట్ర ప్రజలు రాబోయే ఎన్నికల్లో వైసిపిని రాజకీయంగా భూస్థాపితం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేక హోదా, రైల్వే జోన్, మెట్రో తేవాలని, పరిశ్రమలు నెలకొల్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి నాయకులు కొత్తపల్లి ఉషారాణి, టిడిపి నాయకులు సిర్లం ప్రభాకరరావు, పిన్నింటి భాస్కరరావు, పంపాల శ్రీనివాసరావు, కొరికిన చంద్రరావు పాల్గొన్నారు.

30న గీతం ఎడుయూత్ మీట్

ప్రజాశక్తి-మధురవాడ : సమాజంలో మానవత విలువలను పెంచడానికి "కలిసి నడుద్దాం, కలిసి ఎదుగుదాం, ముందుకు సాగుదాం" అనే నినాదంతో పాటు మత్తు మందుల వినియోగానికి వ్యతిరేకంగా యువత ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, ఆధ్యాత్మిక సంస్థ ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంయుక్తంగా ఈ నెల 30వ తేదీన ఎడుయూత్ మీట్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ తెలిపారు. గీతం విశ్వవిద్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను తెలియజేశారు. దాదాపు 25వేల మంది విద్యార్థులు వివిధ కళాశాలల నుంచి ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారని ఆయన వెల్లడించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మికవేత్త గురుదేవ్ రవిశంకర్ హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థలో రెండు వేల మంది గీతం విద్యార్థులు సభ్యులుగా చేరి ప్రయోజనం పొందారని, చదువులో సహితం రాణిస్తున్నారని పేర్కొన్నారు. విశాఖలోని ఇతర కళాశాలల విద్యార్థులు తమ జీవితంలో అత్యుత్తమ ఫలితాలు సాధించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలిచిన విద్యార్థులు ఎడుయూత్‌మీట్.కామ్ ద్వారా ఉచితంగా పాసులను పొందవచ్చని చెప్పారు.

ల్యాండ్ ఫిల్ చర్యలు ఉపసంహరించాలి

- తాడి గ్రామాన్ని తరలించిన తరువాత చేపట్టాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం

ప్రజాశక్తి - పరవాడ

రాంకీ యాజమాన్యం మండలంలోని తాడి గ్రామాన్ని ఆనుకొని చేపట్టిన మరో లాండ్ ఫిల్ ఏర్పాటు చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. ల్యాండ్ ఫిల్ ప్రాంతాన్ని శనివారం లోకనాథం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాండ్ ఫిల్ వల్ల ఇప్పటికే తాడి, తానాం, లంకెలపాలెం, పరవాడ, సాలాపువాని పాలెం తదితర గ్రామాలు ప్రజలు కాలుష్యంతో అల్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ తాడి గ్రామ రెవెన్యూ సర్వే నెంబరు 116లో రూ.200 కోట్లతో మరో ల్యాండ్ ఫిల్ ఏర్పాటు చేయడం దారుణమన్నారు. దీని వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. తాడి గ్రామాన్ని తరలించకుండా ల్యాండ్ ఫిల్ పెట్టడం దుర్మార్గమని, పొమ్మన కుండా పొగ పెట్టే చర్యలకు రాంకీ యాజమాన్యం దిగుతోందని విమర్శించారు. తాడి గ్రామాన్ని తక్షణమే తరలించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ల్యాండ్ ఫిల్ ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లోకనాథం వెంట సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ ఉన్నారు.

ల్యాండ్ ఫిల్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న లోకనాథం, గనిశెట్టి సత్యనారాయణ

కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు

రబీ పంటలపై రైతులు దృష్టి సారించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలో రైతాంగం రబీ పంటలపై వృష్టి సారించాలని అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ పివికే జగన్నాథరావు అన్నారు. పరిశోధన స్థానంలో శనివారం జరిగిన శిక్షణ సందర్భన కార్యక్రమంలో ముఖ్య వక్తగా మాట్లాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని రబీ సీజన్లో ఆరుతడి తక్కువ ఖర్చుతో పెసర మినుము, నువ్వులు వేరుశనగ బొబ్బర్లు, ఉలవలు జనుము మొక్కజొన్న వంటి పంటలు వేసుకోవాలని సూచించారు. రబీ పంటలపై శ్రద్ధ చూపి తగిన యాజమాన్యాలు పాటించడం, చీడ పీడలను నివారించడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి బి మోహన్ రావు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు నేలలో ఉన్న తేమ రబీ పంటలకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. అనకాపల్లి జిల్లా వ్యవసాయ అధికారులు తమ తమ ప్రాంతాల్లో రైతాంగం ఎదుర్కొంటున్న వ్యవసాయ పంటల సమస్యలను శాస్త్రవేత్తల దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై వారు సలహాలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఆత్మ పిడి ఆశా దేవి, చెరకు ప్రధాన శాస్త్రవేత్త ఆదిలక్ష్మి, శాస్త్రవేత్తలు కె.వి రమణమూర్తి, శిరీష సీతారామలక్ష్మి, పి శ్రీదేవి, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మొన్నితను అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

జిల్లాస్థాయి స్పోకెన్ ఇంగ్లీష్ పోటీల్లో మొన్నితకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి- సబ్బవరం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన స్పోకెన్ ఇంగ్లీష్ పోటీల్లో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి బి.మోన్నిత ప్రథమ స్థానం సాధించింది. మొన్నితకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా మొన్నితను జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, పాఠశాల హెచ్ఎం ఎస్.తిరుపతిరావు, ఉపాధ్యాయులు అభినందించారు. మోర్నితను ఆదర్శంగా తీసుకొని తోటి విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్‌లో మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలకు మొబైల్ స్పీకర్ వితరణ

ప్రజాశక్తి -అచ్యుతాపురం : మండలంలోని తిమ్మరాజుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అవసరాల నిమిత్తం శ్రీసాయిరాం కేబుల్ కమ్యూనికేషన్ ప్రతినిధి ఆడారి శివ అప్పలనాయుడు రూ.3000 విలువచేసే పోర్టబుల్ మొబైల్ స్పీకర్‌ను పాఠశాల హెచ్ఎం మారిశెట్టి వెంకట అప్పారావుకు శనివారం విరాళంగా అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు మొబైల్ స్పీకర్ చాలా ఉపయోగపడుతుందని హెచ్ఎం తెలిపారు. శివ అప్పలనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ మోడల్ టెస్టు విజేతలకు బహుమతుల ప్రదానం

బహుమతులు అందజేస్తున్న సిఐ బుచ్చిరాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మోడల్ టెస్టుల్లో విజేతలకు అచ్యుతాపురంలో శనివారం సిఐ ఎం.బుచ్చిరాజు చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి భవాని విద్యానికేతన్ విద్యార్థి పి.జయవర్ధని, ద్వితీయ బహుమతి లోటస్ స్కూల్ విద్యార్థి కె.విమల, 3వ బహుమతి స్రవంతి, చంద్రిక లక్ష్మీత, దీపిక, శైలజ తదితరులు సాధించారు. ఈ సందర్భంగా సిఐ బుచ్చిరాజు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయడంతో ఎస్ఎఫ్ఐ ముందుంటుందన్నారు. ఎస్ఎఫ్ఐ ఇటువంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎం.పద్మ, యుటిఎఫ్ జిల్లా ప్రతినిధి ఎం వెంకట అప్పారావు, కైట్స్ విద్యా విహార్ కరస్పాండెంట్ రెడ్డి గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.రమణ, జిల్లా అధ్యక్షులు జి గీతాకృష్ణ, ఉపాధ్యక్షులు బాలాజీ, నాయకులు జ్ఞానేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కె.సోమునాయుడు పాల్గొన్నారు.

రీ థింకింగ్ క్రియేటివిటీ, ఇన్నోవేషన్‌పై వెబ్‌నార్

ప్రజాశక్తి-అనకాపల్లి

డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో డైట్ సిఎస్ఐ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో శనివారం 'రీథింకింగ్ క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్' అండ్ "ఫండమెంటల్స్ అఫ్ ఐటిఐ అండ్ ఇండస్ట్రీ ట్రెండ్స్" పై వెబినార్ నిర్వహించారు. ఈ వెబినారులో డాక్టర్ స్వామినాథన్ మణికంఠన్ మాట్లాడుతూ ఆవిష్కరణ అనేది వ్యాపార ఆలోచన, సృజనాత్మకత అనేది మనకు తెలిసిన వాటిపై ఆధారపడి ఉంటుందన్నారు. కొత్త ఆలోచనలను రూపొందించడానికి పాత ఆలోచనలను ఎలా ఉపయోగిస్తాం, ఆవిష్కరణలు మానవ పురోగతికి ఉత్ప్రేరకాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ నుండి కళలు, సంస్కృతి వరకు ప్రతి డొమైన్, సెక్టార్‌లో ఆవిష్కరణలను కనుగొనవచ్చని చెప్పారు. డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ సిఎస్ఐ స్టూడెంట్ చాప్టర్ అన్ని రకాల ఈవెంట్స్ నిర్వహిస్తున్నందుకు అభినందించారు. డైట్ వెబినార్‌లో సిఎస్ఐ కోఆర్డినేటర్ ఆర్.స్వప్న , సిఎస్ఐ కన్వీనర్ డాక్టర్ సుజాత, డైట్ అన్ని బ్రాంచీల విభాగాధిపతులు, ప్రిన్సిపాల్ ఆర్.వైకుంఠరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టాలు పంపిణీ చేస్తున్న ఉప ముఖ్యమంత్రి బూడి

రైతులకు సాగు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి- కె.కోటపాడు

ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు శనివారం సాగు పట్టాలను పంపిణీ చేశారు. 2003 సంవత్సరానికి ముందు నుండి సాగులో ఉన్న దాలివలస, కింతాడ, చంద్రయ్యపేట తదితర గ్రామాలకు చెందిన 85 మంది రైతులకు 47 ఎకరాలకు సంబంధించిన పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, తహసీల్దార్ రమేష్ బాబు, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

మెయిన్ రోడ్డుపై ప్రమాదకరంగా గోతులు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట

మండలంలోని కొనకోట -బంగారు మెట్ట ఆర్ అండ్ బి ప్రధాన రహదారిలో దిబ్బిడి, తురకవాని చెరువు వంతెన ప్రాంతాల్లో రోడ్డుపై పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. అవి ప్రమాదకరంగా ఉన్నాయి. ఇటీవల ఈ రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. దీంతో ఈ రోడ్డు గుండా ప్రతిరోజు వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో రోడ్డు కృంగిపోయి గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో ప్రయాణిస్తున్న పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయాల్లో ఈ గుంతలు వాహనదారులకు కనిపించడం లేదు. రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో ఒకవైపు మట్టిని కుప్పలా పోసి, మరొకవైపు గుంతలో రాళ్లూరప్పలను వేసి విడిచిపెట్టారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

రోడ్డు కృంగిపోయి పడిన గోతులో రాళ్లు వేసిన దృశ్యం

మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట

- రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి-అనకాపల్లి

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి నియోజక వర్గంలో శనివారం వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. జాతీయ రహదారి నుంచి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే మార్గంలో రూ.2 కోట్ల 50 లక్షలతో నిర్మించిన ఆర్చ్ మంత్రి ప్రారంభించారు. రూ.11 కోట్ల 50 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో అభివృద్ధి చేయనున్న కలెక్టరేట్ రోడ్డు పనులకు ఎంపీ డాక్టర్ బివి సత్యవతితో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే రూ. 2కోట్లు ఎన్‌టిపిసి సిఎస్ఆర్ నిధులతో రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో యువతకు క్రీడా నైపుణ్యంతో పాటు ఆరోగ్యం మెరుగుపడేందుకు ఆడుదాం ఆంధ్ర ఎంతో ఉపయోగపడిందన్నారు. ఇండోర్ స్టేడియంలో కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకొని క్రీడలలో అనకాపల్లికి జాతీయ అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రవి పఠాన్ శెట్టి జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ రాజ్, వైసిపి అనకాపల్లి నియోజక వర్గ ఇన్‌చార్జి మలసాల భరత్, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లె సూరిబాబు, వైసిపి జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కె.విష్ణుమూర్తి, కార్పొరేటర్లు పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, నీలిమ, జీవీఎంసీ జోనల్ కమిషనర్ వెంకటరమణ, అనకాపల్లి ఆర్డీవో ఎ.చిన్నికృష్ణ, హౌసింగ్ పీడీ కె.రమామణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లు నాగేశ్వరరావు, వీరు నాయుడు, ఉగ్గినిపాలెం సర్పంచ్ గున్నయ్య నాయుడు, ఎన్‌టిపిసి ఏజిఎంలు బిబి.పాత్ర, డాక్టర్ వి.జయం, హెచ్ఆర్ మేనేజర్ కె.ప్రకాశరావు వైసిపి పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఆర్చిని ప్రారంభిస్తున్న మంత్రి అమర్‌నాథ్ తదితరులు

బహుమతులు అందజేస్తున్న బత్తుల తాతయ్యబాబు

టిడిపి మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు కేడర్‌కు సూచించారు. మండలంలోని తురకలపూడి, వడ్డాది గ్రామాల్లో శనివారం జరిగిన ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమంలో బూత ఇన్చార్జులు, మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టిడిపి యాప్ ద్వారా సోషల్ మీడియాలో ఎక్కువగా ప్రచారం చేసిన తలారి శంకర, దండి లక్ష్మి కుమార్‌కు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గునూరు మల్లు నాయుడు, గోకవాడ కోటేశ్వరరావు, కోరుకొండ రవికుమార్, సాయం శేషు, ఎంపిటీసీ కంచిపాటి శ్రీనివాసరావు, సర్పంచ్ సుంకర లక్ష్మి, వచ్చుకర్ల తాతీలు, సయ్యపురెడ్డి శ్రీనివాసరావు, మరిశ సతీష్, గోన్నాబత్తుల శ్రీనివాసరావు, కోట సత్యనారాయణ, దొడ్డి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-అనకాపల్లి : తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వెనుకబడిన వర్గాల సమగ్ర అభివృద్ధి సాధించినట్లు మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మండలంలోని తుమ్మపాల గ్రామంలో శనివారం దాసరి సామాజిక తరగతి ఆత్మీయ సమావేశం జరిగింది. టీడీపీ దాసరి సాధికార సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం, బీసీ కార్పొరేషన్లకు నిధులు, దాసరి సంక్షేమ భవనం తీసుకువస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర దాసరి కన్వీనర్ తుపాకుల అప్పారావు, యడ్ల గోవింద, కోలపర్తి కన్నబాబు, కోలపర్తి శ్రీను, రమణాజీ, కొణతాల శ్రీనివాసరావు, కర్రి బాబీ, రాజు, రాము, దాసరి కుల పెద్దలు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

అన్నమయ్య కీర్తనలు, నృత్యాలు

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక దేవునిగుమ్మం శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో నాలుగో శనివారం శ్రీవెంకట సాయి డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ మేడం శిరీష కాళ్ళకూరి వారి బృందంచే కూచిపూడి అన్నమయ్య కీర్తనలు, నృత్యాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సకల రాజ్యలక్ష్మి గోవిందరావు, ఈవో టి రాజసులోచన, ధర్మకర్త సుంకర వెంకటేశ్వరరావు, అర్చకులు ప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.

చిననందిపల్లి మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని చిననందిపల్లి మాజీ సర్పంచ్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు పోతల రామునాయుడు శనివారం తెల్లవారజామున మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తన ఇంటిలోనే తుది శ్వాస విడిచారు. రామునాయుడు మృతదేహాన్ని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. రామునాయుడు కుమారుడు రఘు, కోడలు, స్థానిక సర్పంచ్ పోతల చెల్లయ్యమ్మ, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. జెడ్పిటీసీ కర్రి సత్యం, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాష్కరరావు, మండల అధ్యక్షుడు బూరె బాబురావు, రామునాయుడు పలువురు సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు మృతదేహం వద్ద నివాళులర్పించారు.

ఉజ్వల ట్రస్టుకు రమాదేవి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని తాడి గ్రామానికి చెందిన ఉజ్వల చారిటబుల్ ట్రస్టుకు పెందుర్తి జనసేన నాయకురాలు గొన్న రమాదేవి రూ.25 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ మేరకు ట్రస్ట్ అధ్యక్షుడు తాడి గోవిందు, గౌరవ సలహాదారు మడక రమేష్ నాయుడుకు చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఈనెల 28న ఆదివారం జరగనున్న ట్రస్ట్ ఐదో వార్షికోత్సవ కార్యక్రమానికి ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ట్రస్ట్ ఆధ్వర్యాన గత నాలుగేళ్లుగా వార్షికోత్సవం సందర్భంగా పేదలకు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు క్రికెట్ టోర్నమెంట్లు, పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఫార్మా పరిశ్రమలు సిఎస్ఆర్ నిధులను ఫార్మా కాలుష్య, నిర్వాసిత గ్రామాల్లో ఖర్చు చేసినట్లయితే మరింత ఉపయోగంగా ఉంటుందని పేర్కొన్నారు.

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై బాధిత రైతుల నిరసన

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండలంలోని కొరువాడ, కెజె.పురం రెవెన్యూల పరిధిలో డి.పట్టా భూములను రీ సర్వే సందర్భంగా ప్రభుత్వం భూములుగా మార్చి, దీనిపై జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో చేసిన ఫిర్యాదులపైనా నిర్లక్ష్యం వహించిన రెవెన్యూ అధికారుల వైఖరిపై బాధిత రైతులు తమ సాగు భూముల్లో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ సాగులో ఉండి, 20 సంవత్సరాలు పైబడి డి.పట్టా కలిగిన భూములను గయ్యాలుగా నమోదు చేశారని, దీనిపై కలెక్టరేట్‌లోనూ, 2023 నవంబర్ 29న కె.కోటపాడులో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలోనూ ఫిర్యాదు చేశామని తెలిపారు. దీంతో కె.కోటపాడు తహశీల్దారు స్వయంగా కెజె.పురం రెవెన్యూలో సాగులో ఉన్న భూములను పరిశీలన చేశారని, రెండో విడతలో డి.పట్టాలిస్తామని ఎండార్స్‌మెంట్ ద్వారా తెలియజేశారన్నారు. కాని రెండో విడత అసైన్మెంట్ కమిటీ ఆర్‌డిఒకు పంపిన జాబితాలో తమ పేర్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కొరువాడ రెవెన్యూ పరిధిలో డి-పట్టాలు కలిగి, సాగులో ఉండి, రీ సర్వేలో ఎల్‌పిఎం నెంబర్ కేటాయించిన పదిమంది డి-పట్టాదారుల భూములను కూడా గయ్యాలుగా మార్చారని, దీనిపైనా ఫిర్యాదు చేస్తే కలెక్టర్ ఆదేశించిన వెంటనే పరిష్కారం చేస్తామని ఎండార్స్‌మెంట్ ఇచ్చారని తెలిపారు. కాని రెండో విడత జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేవో తెలియజేయలేదన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.గోవిందరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలను పక్కన పెట్టిన కె.కోటపాడు తహశీల్దారుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా కొరువాడ జగనన్న లేఅవుట్‌లో ఇతర గ్రామాల వారికి ఇళ్ల స్థలం పట్టాలు ఇస్తున్నారని, దీనిపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారితో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

నినాదాలు చేస్తున్న బాధిత రైతులు

విజ్ఞాన భాండాగారాలుగా గ్రంథాలయాలు

సభలో మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్

ప్రజాశక్తి- మునగపాక

గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలుగా నిలుస్తున్నాయని వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. స్థానిక గౌతమ పఠన మందిరం 49వ వార్షికోత్సవం ముగింపు సభ శుక్రవారం రాత్రి జరిగింది. ఇందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రసాద్ మాట్లాడుతూ విద్య, విజ్ఞానం మనిషి మనుగడకు దోహదపడతాయని, అటువంటి విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గౌతమ పఠన మందిరం ఏర్పాటుకు నాటి గ్రామ పెద్దలు చేసిన కృషి అభినందనీయమన్నారు. అనంతరం గ్రామంలో నేటికీ వ్యవసాయాన్ని జీవనాధారంగా నమ్ముకున్న ఆదర్శ రైతులను సత్కరించి గౌరవించారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం చేశారు. అనకాపల్లికి చెందిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. మందిర కార్యదర్శి వెలగా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్ల జయలక్ష్మి, సర్పంచ్ దిమ్మల అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహన్రావు, విశ్రాంత ఉపాధ్యాయులు ముల్లేటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సూరిశెట్టి సుధారాణి, ఎంపీసీఎస్ అధ్యక్షులు మల్ల సంజీవరావు, కాంద్రేగుల జగ్గారావు, మందిర అధ్యక్షులు దాడి సూరిబాబు, ఉపాధ్యక్షులు ఆడారి లక్ష్మణరావు, కోశాధికారి బూడిద రామారావు, మారిశెట్టి అప్పారావు, ఆడారి పరుశురాం, దాడి శ్రీరామ్మూర్తి, దాడి అప్పలనాయుడు (ఎల్ఐసి) తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న టిడిపి నేత రత్నాకర్

ఘనంగా వీరుడుబాబు తీర్థ మహోత్సవం

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం ఏనుగుతుని గ్రామంలో వీరుడుబాబు తీర్థ మహోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు శనివాడ లక్ష్మీనారాయణ (చిరంజీవి) ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ గణపతి మహిళా సేవా సంఘం సుమారు 30 మంది మహిళలకు సమకూర్చిన చీరలను తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం గ్రామస్తులు దాడి రత్నాకర్‌ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అందె సన్యాసిరావు, మాజీ ఉప సర్పంచ్ అందె రమణ, మలసాల రమణాజీ, యాదగిరి అప్పలనాయుడు, గొంతిన చిరంజీవిరావు, మారిశెట్టి కన్నారావు, మారిశెట్టి ప్రకాష్, మంతిన లక్ష్మణ, మారిశెట్టి ఫణికుమార్, నైనంశెట్టి రమణారావు, సేనాపతి బుజ్జి, సేనాపతి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తిరుగుబాటును ఊహించిన జగన్

ప్రజాశక్తి-అనకాపల్లి

వైసిపి అస్తవ్యస్త, దిక్కుమాలిన పాలనపై ప్రజల్లో వస్తున్న తిరుగుబాటును ముఖ్యమంత్రి జగన్ ఊహించారని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తప్పుకుంటున్నట్టు ముందే ప్రకటించి తప్పుకోకుంటే ప్రజలు తరిమి కొడతారనే భయం జగన్ రెడ్డిలో స్పష్టమైందన్నారు. దిగిపోయినా సంతోషమే అనడం వెనుకా భారీ కారణం ఉందని తెలిపారు. ఈ ఐదేళ్లుగా ప్రజల్ని, ప్రజా వనరుల్ని దోచుకుని దాదాపు రూ.4 లక్షల కోట్లు జగన్ రెడ్డి దోచుకున్నారని ఆరోపించారు. మరోవైపు దాదాపు రూ.10 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని, నేడు అప్పు పుట్టకుంటే జీతాలిచ్చే పరిస్థితి కూడా లేని స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడుల్ని రాష్ట్రం నుండి తరిమేశారని, పెట్టుబడి పెట్టేందుకు వచ్చిన వారిపై బెదిరింపులతో పాటు వాటాలు కూడా అడగడం వలన వారంతా బెంబేలెత్తిపోయి పక్క రాష్ట్రానికి తరలిపోయారని విమర్శించారు. ఈ స్థితిలో రాష్ట్రాన్ని నడపడం ఎలాగూ చేతకాదు కాబట్టి దాన్ని కవర్ చేసుకోవడానికి దిగిపోతున్న సంతోషంగా దిగిపోతానంటూ వాగుతున్నారని ఎద్దేవా చేశారు. సమావేశంలో డాక్టర్ కెకెవిఎ నారాయణరావు, సాలపు నాయుడు, దాడి అప్పారావు, కర్రి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రూరల్ ఎస్ఐగా తేజేశ్వరరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి గ్రామీణ ఎస్ఐగా జి.తేజేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ రూరల్ ఎస్సైగా పనిచేస్తున్న నరసింగరావు నేషనల్ హైవే అథారిటీ సేఫ్టీ ఎస్సైగా బదిలీ అయ్యారు. తేజేశ్వరరావు పరవాడ ఎస్సైగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. విధి నిర్వహణలో సిబ్బంది సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఎస్సై తేజేశ్వరరావు తెలిపారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న తేజేశ్వరరావు

ఘనంగా గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి

స్థానిక గవరపాలెం శ్రీగౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం ఘనంగా జరిగింది. నేల వేషాలు, డిజెలతో ఉత్సవ మూర్తులను ఊరేగించారు. పలు స్టేజ్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరీ పరమేశ్వరులను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక అలంకరణతో చేసిన గౌరీ పరమేశ్వరులను భక్తులు దర్శించుకునేందుకు క్యూ కట్టారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఏపీ ఐడబ్ల్యుఏ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, మాజీ మంత్రులు కొణతాల రామకృష్ణ, దాడి వీరభద్రరావు, టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, లీడర్ పత్రికాధిపతి వివి రమణమూర్తి, ఎన్టీఆర్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రామ్మూర్తి, ఎంపీపీ గొర్లి సూరిబాబు, కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, మాదంశెట్టి చిన్న తల్లి నీల బాబు, మల్ల బుల్లి బాబు జాజుల రమేష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విల్లూరివైడారావ్, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, టిడిపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు దర్శించుకున్న వారిలో ఉన్నారు. వీరిని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సాలువలు కప్పి జ్ఞాపికలతో సత్కరించారు.

గౌరీ పరమేశ్వరుల విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

నృత్యం చేస్తున్న కళాకారులు

అవగాహనతో కేన్సర్ నిర్మూలన

-మానవసేవ సంస్థ సహకారంతో ఉచితంగా వ్యాక్సినేషన్

అవగాహన కల్పిస్తున్న ప్రముఖ గర్భాశయ, క్యాన్సర్ విభాగ నిపుణులు లీల

ప్రజాశక్తి-నక్కపల్లి: హెచ్.పి.వి.(హ్యూమన్ పాపిలోమ వైరస్)తో స్త్రీల లో వచ్చే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారం (సర్విక్స్)కి వచ్చే క్యాన్సర్ ని ముందుగా స్క్రీనింగ్ చేసి నివారించ వచ్చునని ప్రముఖ గర్భాశయ, క్యాన్సర్ విభాగ నిపుణులు లీల దిగుమర్తి అన్నారు. మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, డి.నరసింగరావు, పూర్వ ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో శనివారం అమెరికాలోని బోస్టన్ కు చెందిన మానవసేవ స్వచ్ఛంద సంస్థ, హైదరాబాద్ ఈసి.కె. అభివృద్ధి సంస్థ భాగస్వామ్యం ద్వారా గ్రామీణ ప్రాంతాలలోని ఉన్నత పాఠశాలలలో విద్యార్థులకు క్యాన్సర్‌ని నివారించుటకు గాను టీకాలు వేసే కార్యక్రమంలో భాగంగా ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీల దిగుమర్తి మాట్లాడుతూ, విద్యార్థులకు మానవసేవ సంస్థ ద్వారా ఉచితంగా రెండు డోసుల వ్యాక్సిన్ ఇస్తామని, ఈ వ్యాక్సిన్‌తో ఎటువంటి ఇతర ప్రభావాలు ఉండవని నిర్భయంగా 2 డోసుల వ్యాక్సిన్ వేసుకోవచ్చునని అన్నారు. మానవసేవ సంస్థ వ్యవస్థాపకులు శాస్త్రి ద్వివేదుల మాట్లాడుతూ, రొమ్ము క్యాన్సర్ తో బాధపడిన తన భార్య లక్ష్మీ ఈ సంస్థను స్థాపించిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే మహిళలకు ఆధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండక, అవగాహన లేక చాలామంది క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. అందుకే వీరిని లక్ష్యంగా చేసుకొని సంస్థ ద్వారా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సుమారుగా రూ.10 లక్షల వ్యయంతో పెదరామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు, రూ.25 లక్షల రూపాయల వ్యయంతో వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాక్సిన్ వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి ద్వివేదుల, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు బస్ సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలకు వెళ్లేందుకు ఏపిఎస్ ఆర్టీసి బస్సు సదుపాయం అన్ని డిపోల నుంచి కల్పించాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సామాన్య ప్రజలు వెళ్లి వచ్చేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం ఊరికి దూరంగా మారుమూల ప్రాంతంలో ఉండటం వల్ల అటు ఉద్యోగులు, ఇటు ప్రజలు ప్రయాణించేందుకు సదుపాయం లేక అనేక ఇక్కట్లు పడుతున్నారని చెప్పారు. ప్రైవేటు వాహనదారుల భారం అధికంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ప్రతి సోమవారం ప్రజలు అర్జీలు ఇచ్చుకునేందుకు వృద్ధులు, వికలాంగులు, మహిళలు, గర్భిణీలు వచ్చేందుకు బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనదారులు భారం భరించలేక అనేక కష్టాలు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పాపారావు కోరారు.

పరిశీలిస్తున్న ఎపిఒ

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి -కోటవురట్ల: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. శనివారం బోడపాలెం, జగ్గంపేట, లింగాపురం, చౌడువాడ, ఎండపల్లి గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం ఉపాధి పనుల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపివో గంగు నాయుడు మాట్లాడుతూ, తనిఖీలు జరుగుతున్న గ్రామాల్లో ప్రాంత రైతులు, లబ్ధిదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఉపాధి కూలీలు వీలైతే అందుబాటులో ఉండాలన్నారు.

మాట్లాడుతున్న సర్పంచ్, గ్రామస్తులు

కల్వర్టు నిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలోని వేంపాడు నుండి అమలాపురం మధ్య కూలిన కల్వర్టు నిర్మాణం చేపట్టాలని అమలాపురం పంచాయతీ సర్పంచ్ పెదపూడి శంకర్రావు, గ్రామస్తులు డిమాండ్ చేశారు. మూడు నెలల క్రితం కల్వర్టు కూలి పోయిందని, అధికారులు నేటి వరకు నిర్మాణం చేపట్టకపోవడంతో రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ముఖ్యంగా వర్షం పడితే కల్వర్టు ప్రాంతంలో వర్షపు నీరు ప్రవహించడంతో రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొందన్నారు. కల్వర్టు కూలి మూడు నెలలు అవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు గోవిందరావు, నాయకులు అప్పలరాజు, సత్తిబాబు, రాజు, కాసులు తదితరులు పాల్గొన్నారు.

సర్క్యులర్ ప్రకారం ..

ఆర్‌టిసి కార్మికులకు వేతనాలు చెల్లించాలి

-సిఐటియు నేతల వినతి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: ఎపి పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంట్ ఏపిఎస్ ఆర్టీసి నర్సీపట్నం డిపోలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సర్క్యులర్ ప్రకారం వేతనాలు పెంచాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం డిపో సూపరిండెంటెంట్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏపిఎస్ ఆర్టీసి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ గౌరవ అధ్యక్షులు అడిగర్ల రాజు మాట్లాడుతూ, నర్సీపట్నం డిపోలో సుమారు 70 మంది అన్ని విభాగాలలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారన్నారు. వీరికి కాంట్రాక్టర్లు సర్కిలర్ ప్రకారం వేతనాలు చెల్లించ లేదన్నారు. అన్ని విభాగాల ఉద్యోగుల వేతనాలలో తమ తమ స్థాయిలో కోత విధిస్తున్నారన్నారు. లేబర్ హాలిడేస్ అమలు కాలేదన్నారు. చేయాల్సిన పని గంటల కంటే అదనంగా పని చేస్తున్నారని చెప్పారు.

వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నేతలు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - చీడికాడ: రానున్న సార్వత్రిక ఎన్నికల ముందు వైసీపీకి ఎదురు దెబ్బ తగలడం ఖాయమని మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే రామానాయుడు అన్నారు. అప్పలరాజుపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన సమక్షంలో జైతవరం గ్రామం నుండి ఏడు, పది వార్డులకు చెందిన ఇద్దరు వార్డు మెంబర్లు వైసీపీ నుంచి టిడిపిలో శనివారం రామానాయుడు ఆధ్వర్యంలో చేశారు. వారికి టిడిపి కండువా కప్పారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ, మాడుగుల నియోజకవర్గంలో ఎన్నికలు దగ్గరికి సమీపిస్తున్న కొద్ది ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీలు అనేకమంది వైసీపీని వీడి టిడిపిలోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిన్నం నాయుడు, ఎంపీటీసీ పైల ముత్యాల నాయుడు, మాజీ సర్పంచ్ దోకల అక్కు నాయుడు, మాజీ ఎంపీటీసీ పైల వెంకటరమణ, గ్రామ అధ్యక్షులు రెడ్డి కాశి, యువ అధ్యక్షులు బొడ్డు కృష్ణ రెడ్డి నానాజీ పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న రామానాయుడు

జగ్గంపేటలో అపారిశుధ్యంతో అవస్థలు

ప్రజాశక్తి-కోటవురట్ల: మండలంలోని జగ్గంపేట గ్రామంలో పాఠశాల వద్ద ప్రధాన రహదారిని అనుకుని ఉన్న అపారిశుధ్యంతో స్థానికులు, పాఠశాల సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగునీటి కాలువలో నీరు నిలిచి రోడ్డుపైకి ప్రవహించడంతో పాఠశాల సమీపంలో అంగన్వాడి పాఠశాల విద్యార్థులు సైతం అవస్థలు పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు గడపగడపకు కార్యక్రమంలో భాగంగా సమస్యను పరిష్కరిస్తానని చెప్పినా నేటికీ పరిష్కారం కాలేదని గ్రామస్తులు తెలిపారు.పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దోమల బెడద ఎక్కువ కావడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోలేదని పాఠశాల సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డుపైకి ప్రవహిస్తున్న మురుగునీరు

సర్టిఫికెట్లు అందజేస్తున్న నిర్వాహకులు

వ్యాసరచన పోటీల విజేతలకు సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి-గొలుగొండ: భగవాన్ శ్రీసత్య సాయి సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 2023 సెప్టెంబర్ నెలలో నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త వ్యాసరచన పోటీల్లో భాగంగా ప్రతిభ చాటిన గొలుగొండ మండలం హైస్కూల్స్, జూనియర్ కళాశాల విద్యార్థులకు నిర్వాహకులు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.శనివారం ఏఎల్ పురం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, బోధనా సిబ్బంది చేతుల మీదుగా మొదటి విజేత కె.తేజస్విని, ద్వితీయ వి.మౌనిక, తృతీయ పి.స్పందనలకు సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ పురం శ్రీ సత్య సాయి సేవాసమితి కన్వీనర్ దుల్లా శ్రీనివాస్, సేవాదళ్ లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

హాజరైన రైతులు

ఆడియో కాన్ఫరెన్స్‌లో రైతులకు సూచనలు

ప్రజాశక్తి -కొత్తకోట: కోమల్లుపూడి కృషి విజ్ఞాన కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మత్సవానిపాలెం గ్రామ రైతులకు చీడపీడలు నివారణ సలహాలపై ఆడియో కాన్ఫరెన్స్ ద్వారా పలువురు శాస్త్రవేత్తలు సలహాలను అందించారు.కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ రాజకుమార్ ఆధ్వర్యంలో సలహాలిచ్చారు. వరి మాగానిలో దుక్కి దున్నకుండానే అపరాలు సాగు చేయడం లాబదాయకమన్నారు. అపరాల పంట తొలినాళ్లలో వచ్చు పురుగులు, వాటి సస్యరక్షణపై వివరించారు. మినుము ఆకులపై చిన్న చిన్న రంధ్రాలు వచ్చినట్టు కనిపిస్తే వాటి నివారణకు వేపనూనె లీటరు నీటికి 5మిల్లీ లీటర్ కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిలయ న్స్ ఫౌండేషన్ ప్రతినిదిలు తిరుమలరావు, రామచంద్రరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి -కొత్తకోట:ఎప్పుడు ఎన్నికలు జరిగినా సక్రమంగా నిర్వహించేందుకు పోలింగ్ బూత్‌లు సిద్ధం చేస్తున్నట్లు రావికమతం తహసీల్దార్ మహేశ్వరరావు స్పష్టం చేశారు. శనివారం కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ బూత్ లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, మండలంలో అన్ని గ్రామాలలోని పోలింగ్ బూత్‌లలో సౌకర్యాల కల్పనకు ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పోలింగ్ బూత్‌లో విద్యుత్, తాగునీరు, ఓటర్లు రాకపోకలకు సాగించేందుకు వీలుగా ర్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో నిర్మించి శిధిలమైన ర్యాంపులను కూడా మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. ఆయన వెంట కొత్తకోట వీఆర్వో లక్ష్మి, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు..

పోలింగ్ కేంద్రాల్లో వసతుల పరిశీలన

కోటవురట్ల: మండల వ్యాప్తంగా 52 పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ జానకమ్మ తెలిపారు. మండలంలో గొట్టివాడ, కైలాస పట్నం, పొందూరు, తదితర గ్రామాల్లో వృద్ధులకు వికలాంగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు జానకమ్మ, డిప్యూటీ తహసీల్దార్ సోమశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వుర్దవరావు పాల్గొన్నారు.

కోటవురట్ల మండలంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

వర్కింగ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు ప్రారంభం

ప్రజాశక్తి- కలెక్టరేట్:ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ల అసోషియేషన్ విశాఖ అర్బన్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం వర్కింగ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని డైమండ్ పార్క్ సమీపంలోని ఒక హోటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి.నారాయణలు ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు వర్కింగ్ జర్నలిస్టులకు రెన్యువల్ సభ్యత్వ నమోదు కార్డులు అందజేశారు. నూతన సభ్యత్వ కార్డులు కూడా అందజేసారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు, నారాయణలు మాట్లాడుతూ, జర్నలిస్టులు సంక్షేమానికి తమ యూనియన్‌లు పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు తమ పరిధి మేరకు జర్నలిస్టులకు సహాయం అందిస్తామన్నారు. ప్రధానంగా విద్య, వైద్యానికి సంబంధించి అవసరమైన మేరకు చర్యలు చేపడుతున్నామన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించిన అర్హులైన వారందరికీ ఇవ్వాలని తమ రాష్ట్ర, జాతీయ కార్యవర్గాలు పూర్తిస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. వారం రోజులు పాటు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. సోమవారం నుంచి కలెక్టరేట్ ప్రాంగణంలోని ఏపి ఎన్జీవో భవనంలో ఈ సభ్యత్వం నమోదు తిరిగి ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జి.శ్రీనివాసరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి కొణతాల

ఎన్నికల్లో సత్తా చాటుతాం

-మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ

ప్రజాశక్తి- కలెక్టరేట్:రానున్న ఎన్నికల్లో ఉరకలెత్తే ఉత్సాహంతో పనిచేసి జనసేన సత్తా చాటాలని మాజీ మంత్రి, జనసేన నేత కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం దసపల్లా హోటల్ లో జనసేన నేతల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని 15 నియోజకవర్గాల జనసేన ఇంచార్జి లు, కార్పొరేటర్లు, నేతలతో జరిగిన ఈ సమావేశంలో కొణతాల మాట్లాడుతూ,వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి జనసేన కట్టుబడి ఉందని చెప్పారు. నియోజకవర్గాల వారీగా జనసైనికులతో త్వరలో సమావేశాలు నిర్వహిద్దామన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జనసైనికులు కొణతాలను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు టి.శివశంకరరావు, బొలిశెట్టి సత్యనారాయణ, పిఏసి సభ్యుడు కోన తాతారావు, అనకాపల్లి నియోజక వర్గం పార్టీ ఇన్చార్జి పరుచూరి భాస్కరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

టిడిపి పథకాలను వివరించాలి

ప్రజాశక్తి-రోలుగుంట:ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతీ కార్యకర్త బాబు షూరిటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు పిలుపునిచ్చారు. శనివారం మండలంలో రెండు క్లస్టర్లలో ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ కార్యకర్త డోర్ టు డోర్ మేనిఫెస్టోలోని పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి బత్తుల తాతబాబు, నాయకులు ఎంకె.పట్నం, బిబి.పట్నం, రత్నంపేట, బుచ్చింపేట, క్లస్టర్ 2 రోలుగుంట, కె.నాయుడుపాలెంకు చెందిన నేతలు బాబుల నాయుడు, ఈశ్వరరావు, మల్లు నాయుడు పాల్గొన్నారు.

సురేష్‌కు సేవా పురస్కారం

ప్రజాశక్తి - విశాఖపట్నం : జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో పారా మెడికల్ అప్తాలమిక్ అధికారిగా ఉత్తమ సేవలు అందించిన ఆర్.సురేష్‌కు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశాఖ కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీస్ కమిషనర్ రవి శంకర్ ఉత్తమ సేవా పురస్కారం, ప్రశంసాపత్రం అందజేశారు. 2010లో ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఇప్పటి వరకూ సురేష్ మూడు సార్లు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న పలు సేవలకు 2017, 2019, 2024లో ఆయనకు ఈ గౌరవం దక్కింది. సురేష్‌కు జిల్లా ప్రోగ్రాం మేనేజర్‌గా పనిచేసి ప్రమోషన్‌పై బదిలీ అయిన డాక్టర్ పి.విశ్వమిత్ర, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్య శాల సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి, వైద్య సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న సురేష్

తంగిడి కర్రలు పట్టివేత

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని పల్లా పూరులో కార్పెంటర్ ఇంటి వద్ద నిల్వ ఉంచిన ఆరు తంగిడి కర్రలను పట్టుకున్నామని కేడిపేట రేంజర్ కె.వెంకట్రావు తెలిపారు. వీటిని స్వాధీనం చేసుకోవడంతో పాటు 10వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

ఆలయానికి విరాళం

ప్రజాశక్తి-వడ్డాది:బుచ్చెయ్యపేట మండలం వడ్డాదిలో నిర్మిస్తున్న శ్రీ కృష్ణుడు ఆలయ నిర్మాణానికి కె.రామలింగరాజు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ కంపెనీ ఎండీ బి.శేషగిరరావు రూ.10,1116లను విరాళంగా ఆన్లైన్ ద్వారా అందజేశారు. యాదవ కాలనీకి చెందిన యలమంచిలి నాగరాజు చిరకాలంగా అదే కంపెనీలో సైట్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. అతనితో ఉన్న మంచి పరిచయంతో నాగరాజు అభ్యర్థన మేరకు శేష గిరిరావు విరాళం అందించారు. సహకారాలు అందిస్తున్న కంపెనీ యాజమన్యానికి శ్రీ కృష్ణ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ సభ్యులు కోరారు.

1031వ రోజుకు ఉక్కు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి- కలెక్టరేట్:విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, దీనికి అవసరమైన సొంత గనులను కేటాయించాలని ఎఐటియుసి గాజువాక జోన్ కార్యదర్శి జె.సత్యానందరావు డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటామన్నారు. స్టీల్ ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ కార్మిక ప్రజాసంఘాల జెఏసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు శనివారం నాటికి 1031వ రోజుకు చేరాయి. దీక్షల్లో ఎఐటియుసి, విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఉద్యోగులు నాగరాజు, ఒ.వీర్రాజు, ఎ. సూర్యనారాయణ, పి.పాత్రుడు పాల్గొన్నారు.

లొకేషన్ పరిశీలిస్తున్న దర్శకుడు సుబ్బు ,చిత్ర బందం

ఉపమాకలో వచ్చే నెలలో..

బచ్చలమల్లి సినిమా షూటింగ్

ప్రజాశక్తి- నక్కపల్లి:హాస్య మూవీస్ బ్యానర్ పై అల్లరి నరేష్, అమృత అయ్యర్ (హనుమాన్ ఫేమ్) హీరో హీరోయిన్‌లుగా తెరకెక్కిస్తున్న బచ్చలమల్లి సినిమా షూటింగ్ రెండవ షెడ్యూల్ నక్కపల్లి మండలం ఉపమాక, నక్కపల్లి పరిసర ప్రాంతాల్లో ఫిబ్రవరి నెలలో చిత్రీకరణ చేయనున్నట్లు చిత్ర దర్శకుడు బి.సుబ్బు మంగాదేవి తెలిపారు .చిత్ర టెక్నీషియన్ బృందంతో కలిసి శనివారం ఆయన నక్కపల్లి, ఉపమాక పరిసర ప్రాంతాల్లో లొకేషన్ లను పరిశీలించారు. నక్కపల్లిలో నూకాలమ్మ ఆలయం, ఉపమాకలో వెంకన్న ఆలయం, చెరువు ,ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆధ్యాత్మిక, యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించే దుకు నక్కపల్లి నూకాలమ్మ ఆలయం, ఉపమాక ఆలయ పరిసర ప్రాంతాలు అనువుగా వున్నట్లు చిత్ర యూనిట్ గుర్తించిందన్నారు. ఫిబ్రవరి నెలలో ఈ ప్రాంతంలో చిత్ర చిత్రీకరణ చేపడతా మన్నారు.ఈ చిత్రానికి నిర్మాత రాజేష్ దండా, కెమెరామెన్ రిచర్డ్ నాథన్ ,స్క్రీన్ ప్లే రైటర్ మధు విప్పర్తి, మ్యూజిక్ డైరెక్టర్ విశాల్ చంద్రశేఖర్ (సీతారామ ఫేమ్), ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి, కో డైరెక్టర్ నాగిరెడ్డి, మేనేజర్ చంద్రశేఖర్, డైరెక్షన్ డిపార్ట్మెంట్ ఒనుమల బుచ్చిరాజు వ్యవహరిస్తున్నారని, దసరాకు సినిమా విడుదల చేస్తామని తెలిపారు.

31న రీజనల్ జాబ్ మేళా

ప్రజాశక్తి-పాడేరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, సీ డాప్ సంయుక్త ఆధ్వర్యంలో విజయనగరంలోని గీతం ఇంజినీరింగ్ కాలేజీలో ఈనెల 31న ఉదయం 9గంటల నుండి రీజినల్ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి. ప్రశాంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రీజినల్ జాబ్ మేళాలో ఐటీ, ఫార్మా, రిటైల్, మెడికల్, ఆటోమొబైల్, ఇతర రంగాలకు చెందిన 84 కంపెనీలు పాల్గొంటాయన్నారు. జిల్లాలోని 18 నుండి 35 సంవత్సరాల మధ్య గల పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఆపై చదువు పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు 31న నేరుగా ఇంటర్వ్యూకు పాన్ కార్డు, ఆధార్ కార్డు అర్హత సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు రూ.10,000 నుండి 30,000 వరకు జీతం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు ఫోన్:6304634447 నంబరులో సంప్రదించాలన్నారు.

జగనన్న సురక్ష వైద్యశిబిరం

ప్రజాశక్తి- పెదబయలు :మండలంలోని సీకారి పంచాయతీ కేంద్రంలో శనివారం జగనన్న సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మంది వ్యాధి గ్రస్తులు తరలి వచ్చారు. వైద్యులు పరీక్షించి 14 మందిని మెరుగైన వైద్యం కోసం తరలించారు. ముగ్గురికి సాధారణ జ్వరాలున్నాయి.